www.kalamdaily.com
15-02-2026, ఆదివారం
కలం
ప్రజల గళం..
Follow on: Kalamtelugu

360° SINGLE PAGE TOPIC

ఫార్ములా–ఈ కారు రేస్ కేసు

A1

కేటీఆర్
(మున్సిపల్ శాఖ మాజీ మంత్రి)

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా–ఈ రేస్ కేసు మరోసారి చర్చల్లోకి వచ్చింది. ఐఏఎస్ ఆఫీసర్ అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి కేంద్ర సర్కారు అనుమతి ఇచ్చింది. దీంతో దర్యాప్తు సరికొత్త టర్న్ తీసుకున్నది. ఎప్పుడు ఎవరికి ఎలాంటి నోటీసు వస్తుందో తెలియని అయోమయం నెలకొన్నది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని ప్రధాన నిందితులుగా ఏసీబీ పేర్కొన్నది. ఎంక్వయిరీల తర్వాత చార్జ్‌షీట్‌ను రూపొందించి కోర్టుకు సమర్పించనున్నది. చార్జిషీట్‌లో వీరిపై ఎలాంటి అభియోగాలు నమోదవుతాయన్నది ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఒకవైపు అవినీతి ఆరోపణలతో ఏసీబీ.. మరోవైపు 'ఫెమా' ఉల్లంఘనలు, మనీ లాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేస్తున్నాయి. తాజాగా అరవింద్ కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్రం అనుమతి ఇవ్వడంతో ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంపై కలం 360 డిగ్రీస్ సమగ్ర కథనం...

- తెలంగాణ బ్యూరో, కలం

# ఫార్ములా–ఈ కేసు.. వాట్ నెక్స్ట్?

## ఇప్పటికే కేటీఆర్‌ను విచారించిన ఏసీబీ, ఈడీ

ప్రాసిక్యూషన్‌కు 3 నెలల కింద గవర్నర్ అనుమతి.. తాజాగా అరవింద్ ప్రాసిక్యూషన్‌కూ కేంద్రం ఓకే

చార్జ్‌షీట్ దాఖలుకు ఏసీబీ రెడీ.. ఏం జరగబోతుందోనని బీఆర్ఎస్‌లో టెన్షన్

### ఆరోపణలు ఇవే..

ఫార్ములా-ఈ రేస్ నిర్వహణ పేరుతో గత ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు నిధులు మళ్లించడంలో అవకతవకలు జరిగాయన్నది కేసులో ప్రధాన ఆరోపణ. ఈ వ్యవహారంలోని కీలక అంశాలు:

- గత ప్రభుత్వం 2023 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో తొలిసారిగా అంతర్జాతీయ ఫార్ములా ఈ-రేసు నిర్వహణ.
- హైదరాబాద్‌లో 4 ఏళ్ల పాటు (సీజన్ 9-12) రేసులు నిర్వహించాలన్నది ఒప్పందం.
- 2023 ఫిబ్రవరి 11: సిటీలోని హుస్సేన్ సాగర్ రోడ్డుమీద 'గ్రీన్ కో హైదరాబాద్ ఈ-ప్రిక్స్' పేరుతో 'హైదరాబాద్ స్ట్రీట్ సర్క్యూట్' రేస్ కంప్లీట్.
- గ్రీన్‌కో కంపెనీకి అనుబంధంగా ఉన్న Ace Nxt Gen ప్రధాన స్పాన్సర్.
- ఆర్థికంగా నష్టం వచ్చిందనే కారణంతో సెకండ్ ఇయర్ నుంచి స్పాన్సర్ వద్దని తప్పుకున్న ఏస్ నెక్స్ట్ జెన్.
- అర్ధంతరంగా స్పాన్సర్ తప్పుకోవడంతో స్వయంగా హెచ్ఎండీఏ ఆ పాత్ర పోషించేలా నిర్ణయం తీసుకున్న అరవింద్ కుమార్, కేటీఆర్.
- ఈ కారణంగా హెచ్ఎండీఏ ఖాతా నుంచే నిధుల చెల్లింపు.
- 'ఫార్ములా ఈ ఆపరేషన్స్' అనే విదేశీ సంస్థకు 54.88 కోట్ల ప్రజాధనాన్ని బ్రిటిష్ పౌండ్ల రూపంలో బదిలీ.
- నిబంధనల ఉల్లంఘనతో పాటు అవకతవకలు జరిగినట్లు గుర్తించిన ప్రభుత్వం, ఏసీబీ.
- షెడ్యూలు ప్రకారం సెకండ్ రేస్ 2024 ఫిబ్రవరి 11న జరగాల్సి ఉన్నా రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో రద్దు.
- తెలంగాణ ప్రభుత్వం అగ్రిమెంట్‌కు విరుద్ధంగా నిర్ణయం తీసుకున్నందున ఫార్ములా కార్ రేస్‌ను క్యాలెండర్ నుండి తొలగిస్తున్నట్లు 2024 జనవరిలో ప్రకటించిన ఎఫ్ఈఓ.
- గ్రీన్‌కో, అనుబంధ కంపెనీల నుంచి బీఆర్ఎస్ పార్టీకి దాదాపు రూ. 45 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లు అందినట్లు ప్రాథమికంగా గుర్తించిన ఏసీబీ.
- ఏసీబీ ఆరోపణల ప్రకారం... ఫస్ట్ ఫేజ్‌గా 2022 సెప్టెంబర్-అక్టోబర్ మధ్యలో ఒప్పందం జరుగుతున్న సమయంలోనే పార్టీకి ఎలక్టోరల్ బాండ్స్. సెకండ్ ఫేజ్‌లో భాగంగా ప్రభుత్వం నిధులను ట్రాన్స్ ఫర్ చేసే సమయంలో.
- ఎలక్టోరల్ బాండ్స్ కు, కార్ రేస్‌కు సంబంధం లేదని, ఇది క్విడ్ ప్రో కో కాదంటూ బీఆర్ఎస్, గ్రీన్ కో క్లారిటీ.

### ఇప్పటికే గవర్నర్ ఓకే

ఎమ్మెల్యే కేటీఆర్‌ను విచారించేందుకు 2025 నవంబర్‌లోనే ఏసీబీకి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చారు. నిరుడు సెప్టెంబర్‌లో ప్రాసిక్యూషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వానికి ఏసీబీ సమర్పించింది. దీని ఆధారంగా గవర్నర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరింది. రెండు నెలల తర్వాత గవర్నర్ ఓకే చెప్పారు. దీంతో ఆయనను విచారించేందుకు న్యాయపరమైన చిక్కులు తొలగిపోయాయి.

### అరవింద్ ప్రాసిక్యూషన్‌కు కేంద్రం అనుమతి

ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కేసులో ఆయన ఏ–2గా ఉండడంతో విచారించడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా గత డిసెంబర్ లో డీవోపీటీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. మూడు నెలల తర్వాత ఎట్టకేలకు శనివారం అనుమతి లభించింది. దీంతో ఏసీబీ రంగంలోకి దిగనున్నది. ఎప్పుడు విచారిస్తుందన్నది కీలకంగా మారింది. ఈ కేసులో ఇప్పటికే ఏసీబీ అధికారులు అరవింద్ కుమార్‌ను పలుమార్లు విచారించారు. ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. చార్జ్‌షీట్‌ను రూపొందించి కోర్టులో దాఖలు చేయడానికి ముందు మరికొన్ని వివరాలను రాబట్టాలని ఏసీబీ భావిస్తే.. మరోమారు అరవింద్‌ను విచారించే చాన్స్ ఉంది.



A2

అరవింద్ కుమార్
(మున్సిపల్ శాఖ
మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి)

A3

### ఏ రోజు ఏం జరిగింది?

- 2022 అక్టోబర్ 25
  తెలంగాణ ప్రభుత్వం, ఎఫ్ఈఓ, స్పాన్సర్ ఏస్ నెక్స్ట్ జెన్ త్రైపాక్షిక ఒప్పందం ఫైనల్
- 2022 అక్టోబర్
  ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా రూ. 45.72 కోట్లు హెచ్ఎండీఏ ద్వారా ట్రాన్స్ ఫర్
- 2023 డిసెంబర్ 7
  రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం
- పురపాలక శాఖ బాధ్యతలు చేపట్టిన దానకిషోర్... శాఖాపరమైన ఫైళ్ల పరిశీలనలో భాగంగా వెలుగులోకి వచ్చిన నిధుల మళ్లింపు వ్యవహారం.
- అంతర్గత విచారణకు ఆదేశించిన ప్రభుత్వం.
- ఏసీబీ ఫిర్యాదులో 2024 ఫిబ్రవరి 14న ఎఫ్ఐఆర్ నమోదు.

### చార్జ్‌షీటే తరువాయి

ఈ కేసులో ఏ1గా ఉన్న కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు ఇప్పటికే గవర్నర్ అనుమతివ్వడం.. ఏ2గా ఉన్న ఐఏఎస్ అరవింద్ కుమార్ ప్రాసిక్యూషన్‌కు తాజాగా కేంద్రం పర్మిషన్ ఇవ్వడంతో త్వరలోనే ఏసీబీ చార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఈ మేరకు అన్నీ సిద్ధం చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కోర్టులో విచారణ ఎదుర్కొనే మొదటి మాజీ మంత్రి కేటీఆరే కానున్నారు. ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీఖాన్ నేతృత్వంలోని టీమ్ ఈ చార్జ్‌షీట్ ను ఫైల్ చేయనుంది. ఒకవైపు ఏసీబీ.. మరోవైపు ఈడీ కూడా ఈ కేసులో దర్యాప్తు చేస్తుండటం.. తాజాగా చోటుచేసుకున్న పరిణామాలు రాజకీయంగా మరింత హీట్ పుట్టిస్తున్నాయి. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్, కేటీఆర్, సంతోష్, కేసీఆర్ విచారణను ఎదుర్కొనగా.. ఇప్పుడు మళ్లీ ఫార్ములా కేసు తెరమీదికి రావడం బీఆర్ఎస్ నేతలను కలవరపెడుతున్నది. ఏ క్షణం ఏం జరుగుతుందోనని టెన్షన్ నెలకొన్నది.

### కేటీఆర్ ఎంక్వయిరీ ఇలా..

- **2025 జనవరి 9 :** ఫస్ట్ టైమ్ ఏసీబీ ఎంక్వయిరీకి హాజరైన కేటీఆర్. ఏడు గంటల పాటు విచారణ.
- **2025 జనవరి 16 :** మనీ లాండరింగ్ కోణంలో ఈడీ అధికారుల ఎంక్వయిరీ.
- **2025 మే 28 :** కేటీఆర్‌కు రెండోసారి నోటీసు ఇచ్చిన ఏసీబీ. విదేశీ పర్యటన కారణంగా గైర్హాజరు.
- **2025 జూన్ 16 :** విదేశాల నుంచి వచ్చిన తర్వాత రెండోసారి ఏసీబీ విచారణకు హాజరు.
- **2025 సెప్టెంబర్ 9 :** ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ఏసీబీ.
- **2025 సెప్టెంబర్ :** కేటీఆర్ ప్రాసిక్యూషన్ కోసం గవర్నర్ అనుమతి కోరుతూ తెలంగాణ ప్రభుత్వం లేఖ.
- **2025 నవంబర్ 20 :** కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు అనుమతిస్తూ గవర్నర్ ఉత్తర్వు.
- **2025 డిసెంబర్ 3 :** ఐఏఎస్ ఆఫీసర్ అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ.
- **2026 ఫిబ్రవరి 14 :** అనుమతి ఇస్తూ తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం రిప్లై.

### అరవింద్ కుమార్ ఎంక్వయిరీ ఇలా

- **2024 జనవరి :** ప్రాథమిక విచారణలో భాగంగా ఫస్ట్ టైమ్ స్టేట్‌మెంట్ ఇచ్చిన ఐఏఎస్ అరవింద్.
- **2024 ఫిబ్రవరి :** వరుసగా రెండు రోజుల పాటు ఏసీబీ కార్యాలయంలో విచారణ.
- **2024 జులై :** నిధుల బదిలీకి సంబంధించిన అంశంపై ఈడీ అధికారుల ఎంక్వయిరీ.
- **2024 జనవరి :** హెచ్ఎండీఏ రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి ఫస్ట్ ఎంక్వయిరీ (ఏసీబీ).
- **2024 జూలై, ఆగస్టు :** నిధుల మళ్లింపుపై, టెక్నికల్ అంశాలపై ఈడీ ఎంక్వయిరీ.

A3

బీఎల్ ఎన్ రెడ్డి
(హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్)

- ఫార్ములా–ఈ రేసు కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి (A3)ని ఏసీబీ రెండుసార్లు విచారించింది. 2025 జనవరి 3న 5 గంటల పాటు, మే 22న మరోసారి ప్రశ్నించింది.
- యూకేకు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్ (FEO)' ప్రతినిధులను కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించి, స్టేట్ మెంట్ రికార్డు చేసిన ఏసీబీ.

A4 ఫార్ములా-ఈ ఆపరేషన్స్ సంస్థ ప్రతినిధులు A5

### దానకిషోర్ ఫిర్యాదుతో స్టార్ట్

- అప్పటి పురపాలక శాఖ కార్యదర్శి దానకిషోర్ అవినీతి నిరోధక శాఖకు 2024 అక్టోబర్ 18న ఫిర్యాదు.
- ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతులు లేకుండా చేసిన పేమెంట్స్ వల్ల ఖజానాకు నష్టం వాటిల్లిందని కంప్లైంట్.
- ఏసీబీ విచారణకు ఆదేశిస్తూ అప్పటి చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఉత్తర్వులు జారీ.
- 2024 డిసెంబర్ 19న ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసిన ఏసీబీ.
- రేసు నిర్వహణతో క్విడ్ ప్రో కో రూపంలో బీఆర్ఎస్‌కు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు జమ.